జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నల్లగొండ

సూర్యాపేట - యాదాద్రి భువనగిరి

శుక్రవారం 19 సెప్టెంబర్ 2025 పేజీలు : 14






2 లో..

పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

## పెండింగ్‌లో ఉన్న సదరం కేసులను

# వచ్చే నెలలోపు పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**




2 లో..

## వైద్య రంగాన్ని బలోపేతం

# చేయడమే ప్రభుత్వ లక్ష్యం



అన్ని వర్గాల ప్రజలకు వైద్యులు మెరుగైన వైద్యం అందించాలి....

ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి

ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేసిన ఎంపీఎల్ కంపెనీని అభినందించిన ఎమ్మెల్యే వేముల వీరేశం

5 లో..

వైద్యారంగాన్ని మరింత బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. చిట్యాల మండలం వెలిమినేడు గ్రామం ప్రాథమిక వైద్య కేంద్రంలో ఎంపీఎల్ కంపెనీ సహకారంతో ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్ ను నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం తో కలిసి ఆయన ప్రారంభించారు.




# తనపై సోషల్ మీడియాలో వచ్చే పుకార్లను ప్రజలు నమ్మొద్దు

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

ఒక పత్రిక పేరుతో సోషల్ మీడియాలో ప్రచారం చేయడం పట్ల ఖండన

కాళేశ్వరం అవినీతిపై మొదట అసెంబ్లీలో తానే ప్రశ్నించాను

2వ పేజీ

## యూరియా కోసం మళ్ళీ

# రోడ్డెక్కిన రైతులు

**నిడమనూరు, సెప్టెంబర్18(ప్రజాజ్యోతి):** నిడమనూరు మండల కేంద్రంలో గురువారం రైతులు యూరియా కోసం మళ్ళీ రోడ్డెక్కారు .ఎరువుల దుకాణాల్లో స్టాక్ ఉన్నా రైతులకు ఇవ్వకపోవడం, బ్లాక్లో విక్రయాలు జరగడంతో ఆగ్రహం వ్యక్తం చేస్తూ జాతీయ రహదారిపై ధర్నాకు దిగారు. యూరియా లేక పంటలు దెబ్బతింటున్నాయన్నారు.అప్పుల ఊబిలో చిక్కుకుంటామని ఆవేదన వ్యక్తం చేశారు.ధర్నా కారణంగా కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ ఏర్పడి ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ప్రభుత్వం,స్థానిక నాయకులు వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు.లేకపోతే మళ్లీ రోడ్లపైకి వస్తామని రైతులు హెచ్చరించారు. యూరియా కొరత పరిష్కారం కాకపోతే పరిస్థితి ఉద్రిక్తమయ్యే అవకాశం ఉందని స్థానికులు అంటున్నారు.





2 లో..

# నాగార్జునసాగర్ ప్రాజెక్టు ను పరిశీలించిన కే ఆర్ ఎం బి చైర్మన్

# పెండింగ్‌లో ఉన్న సదరం కేసులను వచ్చే నెలలోపు పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



నల్గొండ సెప్టెంబర్ 18(ప్రజా జ్యోతి ప్రతినిధి):

పెండింగ్ లో ఉన్న సదరం కేసులను వచ్చే నెలలోపు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డిని ఆదేశించారు. గురువారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో నిర్వహించే సదరం శిబిరాన్ని సందర్శించారు. సదరం క్యాంపు లను ఆసుపత్రిలోని పాత భవనంలో నిర్వహిస్తుండగా, నూతన భవనంలోకి మార్చాలని ఇదివరకే జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేయడం జరిగింది. అయితే కొత్త భవనానికి సంబంధించిన పార్టీషన్, ఎలివేషన్ పనులవల్ల శిబిరం మార్పు సాధ్యమా కాలేదని డిఆర్ డి ఓ కలెక్టర్ దృష్టికి తెచ్చారు. పాత భవనంలోని ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని కొత్త భవనంలో సదరం క్యాంపుల నిర్వహణ చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. అంతేకాక పెండింగ్ లో ఉన్న 2564 సదరం దరఖాస్తులను పరిశీలించి వచ్చే నెల నాటికి క్యాంపుల నిర్వహన, పరిష్కారం పూర్తిచేయాలని ఆదేశాలు జారీ చేశారు. జి జి హెచ్ డిప్యూటీ ఆర్ ఎం ఓ డాక్టర్ నగేష్ తదితరులు ఉన్నారు.

# నాగార్జునసాగర్ ప్రాజెక్టు ను పరిశీలించిన కే ఆర్ ఎం బి చైర్మన్

నాగార్జునసాగర్ సెప్టెంబర్18 (ప్రజా జ్యోతి)

కృష్ణానది యాజమాన్య బోర్డు చైర్మన్ బిపి పాండే ఆధ్వర్యంలో కే ఆర్ ఎం బి సభ్యులు కేకే జాన్గిడ్ లతో కలిసి గురువారం నాగార్జునసాగర్ ప్రాజెక్టును సందర్శించి పరిశీలించారు.దీనిలో భాగంగా నాగార్జునసాగర్ ప్రధాన డ్యామ్ ను,గ్యాలరీలను కుడికెనాల్ ను, ఎడమ కెనాల్ పవర్ హౌస్ ను,ప్రధాన జల విద్యుత్ కేంద్రాన్ని సందర్శించారు.దీంతో పాటు స్వచ్ఛత హి సేవ క్యాంపెన్లో భాగంగా ప్రాజెక్టు అధికారులు సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించి ప్రధాన డ్యాం,పైలాన్ పిల్లర్ పార్కులను శుభ్రపరిచారు.అనంతరం పైలాన్ పిల్లర్ పార్కులో మొక్కలు నాటారు.శుక్రవారం నాడు నాగార్జునసాగర్ ప్రాజెక్టు పరిధిలోని లో లెవెల్ కెనాల్ ను,లెఫ్ట్ కెనాల్ ను సందర్శించనున్నారు.సాగర్ సందర్శనలో భాగంగా వీరు బుద్ధవనాన్ని సందర్శించారు. బుద్ధ వనములోని బుద్ధుని పాదాల వద్ద వందనం సమర్పించిన అనంతరం బుద్ధ చరిత వనం,ధ్యానవనం,స్థూప వనాలను సందర్శించి మహాస్థూపం ధ్యాన మందిరంలోని బుద్ధ విగ్రహం వద్ద బుద్ధ జ్యోతి వెలిగించారు.బుద్ధవనం ఎస్టేట్ మేనేజర్ రవిచంద్ర బుద్ధవనానికి సంబంధించిన బ్రోచర్లను వారికి అందజేశారు.వీరికి స్థానిక టూరిజం గైడ్ సత్యనారాయణ బుద్ధవనం విశేషాలను వివరించారు.వీరితోపాటు కె ఆర్ ఎం బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరావు,సాగర్ డ్యాం ఇ ఇ సీతారాం,డి ఈ అశోక్ ఆనంద్,ఏఈ కృష్ణయ్య,ఎస్పీఎఫ్ ఆర్ఐ శ్రీనివాసరా ఉన్నారు.



# బాలికల గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

### విద్యార్థినులు బాగా చదువుకోవాలి, తల్లిదండ్రులు ఎంతో కష్టపడి పిల్లలను చదివిస్తారు

### విద్యార్థినిలు సైతం బాగా చదివితే భవిష్యత్తులో సమాజంలో మంచి స్థానంలో ఉంటారు

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



నల్గొండ సెప్టెంబర్ 18(ప్రజా జ్యోతి ప్రతినిధి):

చదువు ద్వారానే అన్ని సాధ్యమవుతాయని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. గురువారం ఆమె నల్గొండ జిల్లా, పెద్దవూర



మండల కేంద్రంలోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ బాలికల గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల స్టోర్ రూమ్ ను వంటగదిని, పరిసరాలను పరిశీలించారు. అనంతరం భోజనం చేస్తున్న విద్యార్థులతో ఆమె ముఖాముఖి మాట్లాడారు. విద్యార్థినులు బాగా చదువుకోవాలని, తల్లిదండ్రులు ఎంతో కష్టపడి పిల్లలను చదివిస్తారని, తల్లిదండ్రుల కష్టానికి తగ్గట్టుగా విద్యార్థినిలు సైతం బాగా చదివితే భవిష్యత్తులో సమాజంలో మంచి స్థానంలో ఉంటారని, చదువుతోనే అన్ని సాధ్యమవుతాయని అన్నారు. ఇంగ్లీషు భాషపై పట్టు సాధించాలని, ఇంగ్లీష్ పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, ఇంగ్లీష్ వల్ల ప్రపంచవ్యాప్తంగా ఎక్కడికి వెళ్లినా రాణించవచ్చని అన్నారు. ఆరోగ్యానికి పౌష్టికాహారం తీసుకోవాలని, తప్పనిసరిగా గుడ్లు తినాలని అన్నారు. మినీ గురుకులానికి అప్రోచ్ రోడ్డు కావాలని కోరగా మంజూరు చేశారు. అంతేకాక విద్యార్థులకు ఆట వస్తువులను మంజూరు చేశారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ పెద్దవూర ఎంపీడీవో కార్యాలయంలో ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద చేపట్టిన గృహ నిర్మాణం పై సమీక్ష నిర్వహించారు. శనివారం నాటికి పి ఎం ఆవాస్ యోజన కింద 30% గ్రౌండింగ్ ను పూర్తిచేయాలని ఆదేశించారు. ఆ తర్వాత జిల్లా కలెక్టర్ చలకుర్తి జవహర్ నవోదయ విద్యాలయను తనిఖీ చేసి విద్యార్థులతో మాట్లాడి విద్యార్థులకు అందిస్తున్న భోజనము, విద్య, తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. బాగా చదవడం ద్వారా ఇంటర్మీడియట్ తర్వాత నీట్ వంటి పోటీ పరీక్షలలో మంచి ర్యాంకులు సాధించవచ్చని, అలాగే స్పెషలైజేషన్ కోర్సులలో మంచి మార్కులు సాధిస్తే ఆ సబ్జెక్టులో సైతం బాగా రాణించవచ్చని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ లైబ్రరీని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్, పెద్దవూర తహసిల్దార్ శాంతి లాల్, ఎంపీడీవో ఉమాదేవి, ఎంఈఓ రాము, ఆర్ ఐ శ్రీనివాస రెడ్డి, పాఠశాలల ప్రిన్సిపాల్స్ , పంచాయతీ కార్యదర్శులు, తదితరులు ఉన్నారు.

# తనపై సోషల్ మీడియాలో వచ్చే పుకార్ల ను ప్రజలు నమ్మొద్దు

### మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

### ఒక పత్రిక పేరుతో సోషల్ మీడియాలో ప్రచారం చేయడం పట్ల ఖండన

### కాలేశ్వరం అవినీతిపై మొదట అసెంబ్లీలో తానే ప్రశ్నించాను

### తాను అవినీతిని సమర్థిస్తున్నట్లుగా సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం

### గుంటూరులో ప్రైవేటు కార్యక్రమానికి వెళుతున్నాను

### కొందరు జగన్ ని కలవడానికా అంటూ దుష్ప్రచారం చేస్తున్నారు

### త్రిబుల్ ఆర్ ను కట్టాల్సిందే కానీ బాధితులకు సరైన పరిహారం ఇవ్వాలి

### అలైన్మెంట్ మార్పులో బాధితులకు కొన్ని అనుమానాలు ఉన్నాయి

### విలేకరులతో మునుగోడు ఎమ్మెల్యే స్పష్టీకరణ

చిట్యాల, సెప్టెంబర్ 18, (ప్రజాజ్యోతి) : తనపై సోషల్ మీడియాలో కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ప్రజలు దానిని నమ్మవద్దని కాంగ్రెస్ నాయకుడు, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. ఏపీలోని గుంటూరులో ఒక ప్రైవేటు కార్యక్రమానికి వెళు తూ చిట్యాల మండల కేంద్రంలో రాజగోపాల్ రెడ్డి గురువారం విలేకరులతో మాట్లాడారు. కొందరు తనపై సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేయడం పట్ల ఖండించారు. కాలేశ్వరంలో అవినీతి జరగలేదని, తాను కేసీఆర్ ను సమర్థిస్తున్నట్లుగా, మంత్రి పదవి ఇవ్వనందుకే సీఎం రేవంత్ రెడ్డిని విమర్శిస్తున్నట్లుగా ఒక పత్రికలో వార్త లు ప్రచురించినట్లుగా సోషల్ మీడియాలో తప్పుడు కథనాలను ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. అసెంబ్లీలో కాలేశ్వరం అవినీతిపై మొట్టమొదట ప్రశ్నించింది తానేనని స్పష్టం చేశారు. గుంటూరులో తన స్నేహితుడు మాజీ ఎంపీ మోదుగుల వేణుగోపాల్ రెడ్డి పిలిచిన ఒక ప్రైవేటు కార్యక్రమానికి తాను వెళుతున్నానని తనతోపాటు మునుగోడు నియోజకవర్గ నాయకులు వస్తున్నారని తెలిపారు. ఆ కార్యక్రమం అనంతరం విజయవాడలో కనకదుర్గాదేవి అమ్మవారిని దర్శించుకుందామని వెళుతున్నామని దీనిని కొందరు వైయస్ జగన్ ని కలవడానికనీ, కొత్త పార్టీ పెడుతున్నానని అంటూ సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారని ప్రజలు దీనిని నమ్మవద్దని కోరారు. త్రిబుల్ ఆర్ రోడ్డు ను కట్టాల్సిందేనని స్పష్టం చేశారు. కానీ త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ మార్పులో కొంత బాధితులకు అనుమానాలు ఉన్న మాట వాస్తవమన్నారు. భూములు కోల్పోతున్న బాధితులకు నూరు శాతం పరిహారం చెల్లించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. నేను బాధితులకు న్యాయం చేయడం కోసం వారి తరఫున ప్రభుత్వంతో అంతర్గతంగా, బహిర్గతంగా కొన్ని వేదికలలో ప్రభుత్వాన్ని ప్రశ్నించానని తెలిపారు. తమ కుటుంబం నేపథ్యమే కాంగ్రెస్ పార్టీ కి అనుకూలం అన్నారు. కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడం కోసమే తాను బాధితుల తరఫున మాట్లాడుతున్నానని తెలిపారు. తాము ఎప్పుడూ కాంగ్రెస్ నాయకులు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ పట్ల అభిమానంతోనే ఉన్నానని వివరించారు.

# మండలంలో కల్లు గీత సంఘం సభలు



**గుండాల సెప్టెంబర్ 18 (ప్రజా జ్యోతి)**

గుండాల మండల కేంద్రంలో నిర్వహించిన కల్లు గీత సంఘం మహా సభలోసూదగాని రామచంద్రయ్య గౌడ్ మాట్లాడుతూ గీతా వృత్తిలో ఆధునిక పద్ధతులు ప్రవేశపెట్టేందుకు చర్యలు తీసుకోకుండా ఎన్నిమాటలు చెప్పినా నీటి మూటలుగానే మిగిలిపోతాయి. దశాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించుకున్న తెలంగాణ రాష్ట్రంలో కల్లుగీస్తున్న గౌడన్నల బతుకులకు భరోసా లేకుండాపోయింది. తాళ్లు ఎక్కే క్రమంలో ప్రమాదం జరిగి వందలాది మంది చనిపోతున్నారు. కాళ్లు చేతులు విరుగుతున్నాయి.నడుములు పడిపోయి మంచాన పడుతున్నారు. అచేతనావస్థలో ఉన్న వారు చావలేక బతుకులీడుస్తున్న దుస్థితి నెలకొంది. ప్రభుత్వ లెక్కల ప్రకారమే ఏటా సగటున 550 మంది గౌడన్నలు చెట్టుపై నుంచి జారిపడుతున్నారు. వారిలో సగటున 180 మంది చనిపోతున్నారు. అంటే ప్రతి రెండు రోజులకు ఒక గీత కార్మికుడు చనిపోతున్నారు. కల్లు గీత వృత్తిలో వున్నంత ప్రమాదం ఏ వృత్తిలో లేదు. ప్రపంచం అత్యాధునిక టెక్నాలజీతో చంద్రయాన్ లాంటి విజయవంతమైన ప్రయోగాలు చేస్తున్న ఈ తరుణంలో సంప్రదాయ పద్ధతిలో సాగుతున్న గీత వృత్తిలో సాంకేతికత పెంచాల్సిన అవసరం ఉంది. వీరిని ఈ ప్రమాదాల నుండి కాపాడాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వంపై ఉన్నది. వృత్తిలో ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలి. సురక్షిత మోకులు ఇవ్వాలి. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల గౌడ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పోషణ మాసం 2025 కార్యక్రమం

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 18(ప్రజాజ్యోతి):**

మనం తీకునే ఆహారంలో నూనెలు,చక్కెరలు,ఉప్పు సరిపోను



మోతాదులో ఉపయోగించటం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని జిల్లా సంక్షేమ అధికారి దయానందరాణి తెలిపారు.పోషణ మాసం 2025 కార్యక్రమంలో భాగంగా పోషకహార లోపం,ఒబేసిటీ గురించి సూర్యాపేట పట్టణం అంబేద్కర్ నగర్ 1 అంగన్వాడి లో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి పాల్గొన్నారు.ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ రోజువారి ఆహారంలో ఆకుకూరలు,కూరగాయలు ముఖ్యంగా మునగ ఆకు మనం తీసుకోవడం వలన రక్తహీనత బారిన పడకుండా ఉంటామని,కిషోర్ బాలికలకు తినుభండారాలైన చాక్లెట్స్,బిస్కెట్ మరియు ఇతర నూనెలో అధికంగా వేయించిన వాటికి బదులుగా ప్రతిరోజు పల్లిపట్టి,నువ్వుల లడ్డు ఇవ్వాలని చెప్పారు.ఆరు సంవత్సరాలలోపు పిల్లలందరికీ ప్రతినెల బరువులు,ఎత్తులు పరిశీలించి వారి పోషణ స్థాయి ఏ విధంగా ఉందో తల్లిదండ్రులకి తెలుసుకొనేలా చేసి వారి పోషణ లోపంకు గురికాకుండా చూసుకోవాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు ,అంగన్వాడీ టీచర్లు,ఆయాలు,లబ్ధిదారులు పాల్గొన్నారు.

# బతుకమ్మ ఉత్సవాల కోసం ముస్తాబవుతున్న బతుకమ్మ బండ



**గుండాల సెప్టెంబర్ 18 (ప్రజా జ్యోతి)**

తెలంగాణ ప్రాంతంలో మహిళలకు అతి పవిత్రమైన పండుగ అన్ని దేవతలకు అవసరమైన పూలు ఈ పూలకె పువ్వుల పండుగ బతుకమ్మ ఉత్సవాలు ప్రారంభమవుతున్న సందర్భంగా ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య నిధులనుండి మండల కేంద్రంలో బతుకమ్మ ఆడే ప్రదేశంలో ఆయా కుల దేవతల ఆలయాల ముందు బతుకమ్మ ఆడే ప్రదేశంలో దాదాపుగా 16 లక్షలు వెచ్చించి సీసీ రోడ్ల నిర్మాణం పనులు రెండు రోజు నుంచి ప్రారంభించారు ఈ సందర్భంగా కుల సంఘాల సంఘ సభ్యులు గత వందల సంవత్సరాల నుండి బతుకమ్మ ఉత్సవాలు నిర్వహించుకుంటున్న గుండాల మండల కేంద్రంలో ఏడో రోజు సద్దుల బతుకమ్మ ఆడుకోవడం ఇక్కడి సాంప్రదాయం ఇక్కడి ఊరి ఆడపిల్లలు గాని ఊరి కోడళ్ళుగాని రెండు గ్రామాలలో సద్దుల బతుకమ్మ ఆడుకోవడం ఈ గ్రామ మహిళలకె సాధ్యం ఈ సద్దుల బతుకమ్మ ఉత్సవాలు చూడడానికి చుట్టుపట్టు నాలుగైదు మండలాల నుండి మహిళలు రాజకీయ నాయకుల జిల్లా స్థాయి అధికారులు ఈ ఉత్సవాల్లో పాల్గొంటారు ప్రత్యేక బతుకమ్మ కోసం నిధులు కేటాయించి సీసీ రోడ్లు ఏర్పాటు చేయడం అభినందనీయమని పలువురు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు

# కెజిబివి, ఇంటర్మీడియట్ కళాశాలలో ఫలితాలను పెంచడంపై దృష్టి సారించాలి

**కొన్ని కళాశాలల్లో ఫలితాలు తక్కువగా ఉన్నాయని, అలాంటి కళాశాలల్లో ఫలితాలు పెంపొందించడం పై దృష్టి సారించాలి**

**విద్యార్థులను సొంత పిల్లల్లా భావించి విద్యను అందించాల్సిన అవసరం ఉంది**

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**నల్గొండ సెప్టెంబర్ 18(ప్రజా జ్యోతి ప్రతినిధి):**





కెజిబివి, ఇంటర్మీడియట్ కళాశాలలో ఫలితాలను పెంచడంపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆయా పాఠశాలలు, ఇంటర్ కళాశాలల ప్రిన్సిపాల్స్ ను ఆదేశించారు. బుధవారం ఆమె కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో కేజీ బి వి లు, ఇంటర్ కళాశాలల్లో ప్రవేశాలు, అప్లిఏషన్, ఫలితాలు, ఫేస్ రికగ్నిషన్ సిస్టం తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. గడిచిన 3 సంవత్సరాలలో ప్రవేశాలు తక్కువగా ఉన్నాయని, రాష్ట్ర ప్రభుత్వం ఇంటర్ కళాశాలల్లో లెక్చరర్ల కోరతను తీర్చడమే కాకుండా, అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నదని, అందువలన అడ్మిషన్స్ పెరిగే విధంగా ప్రిన్సిపల్స్ ప్రత్యేక శ్రద్ధ వహించాలని చెప్పారు. అలాగే కొన్ని కళాశాలల్లో ఫలితాలు తక్కువగా ఉన్నాయని, అలాంటి కళాశాలల్లో ఫలితాలు పెంపొందించడం పై దృష్టి సారించాలన్నారు. జిల్లాలోని అన్ని ఇంటర్ కళాశాలల్లో నూటికి నూరు శాతం పేస్ రికగ్నిషన్ సిస్టం కవరయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. యు డైస్ పూర్తిస్థాయిలో చేయాలని, అన్ని వివరాలు ఎప్పటికప్పుడు నింపాలని అన్నారు. కాగా ప్రభుత్వ సెక్టార్ లో పనిచేసే 97 మోడల్ స్కూల్స్, కేజీబీవీ, ట్రైబల్ వెల్ఫేర్, సోషల్ వెల్ఫేర్, మైనార్టీ వెల్ఫేర్, మోడల్ స్కూల్ లకు సంబంధించిన ప్రిన్సిపాల్స్ తో ఆమె సమీక్ష నిర్వహించారు. విద్యార్థులను సొంత పిల్లల్లా భావించి విద్యను అందించాల్సిన అవసరం ఉందని కలెక్టర్ అన్నారు. అడ్మిషన్స్ తక్కువగా ఉన్నచోట అందుకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల హాజరు శాతం పెంపొందించే చర్యలు చేపట్టాలని, అభ్యసన సామర్థ్యాలు పెంపొందించాలన్నారు. తాను కేజీబీవీలు, ఇతర పాఠశాలల సందర్శన సందర్భంగా విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించడం జరుగుతున్నదని, కొన్ని పాఠశాలల్లో అభ్యసన సామర్థ్యాలు లోపించినట్లు గుర్తించామని, అందువల్ల ఈ అంశంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని చెప్పారు. జిల్లా ఇంటర్మీడియట్ వైద్యాధికారి దశ్రు నాయక్, డీఈవో భిక్షపతి, ఆర్సిఓ స్వప్న, బలరాం, తదితరులు మాట్లాడారు. కాగా వివిధ పాఠశాలలు, కళాశాలల ప్రిన్సిపల్స్ ఈ సమీక్షా సమావేశానికి హాజరయ్యారు.

# భరత్ రెడ్డి కి ఎమ్మెల్యే జైవీర్ నివాళి...

**హాలియా,సెప్టెంబర్18(ప్రజా జ్యోతి) :**

మున్సిపాలిటీ పరిధిలోని అనుముల గ్రామానికి చెందిన కుందూరు భరత్ రెడ్డి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం రాత్రి గుండెపోటుతో మరణించారు. గురువారం ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డికి విషయం తెలిసిన వెంటనే ఎం ఎల్ సి శంకర్ నాయక్ తో కలిసి ఆయన నివాసానికి విచ్చేసి మృతుడి భౌతిక కాయంపై పూలమాల వేసి నివాళులర్పించారు.వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటానాని హామీ ఇచ్చారు.అనంతరం ఇటీవల మృతి చెందిన బొమ్ము పుల్లమ్మ, నడ్డి ధయాంకర్ కుటుంబాలకు వెళ్లి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కలసాని చంద్రశేఖర్,మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి,యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు గౌని రాజా రమేష్ యాదవ్,సాగర్ రెడ్డి,పిల్లి ఆంజనేయులు,మాజీ కౌన్సిలర్ ప్రసాద్ నాయక్,మార్కెట్ డైరెక్టర్ గొర్ల ఈదయ్య,కుందూరు శ్యాంసుందర్ రెడ్డి,రావుల వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.



# మహిళలు స్వేచ్ఛ సమానత్వం కోసం ఉద్యమించాలి

## ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టుపల్లి అనురాధ



**భువనగిరి,సెప్టెంబర్ 18(ప్రజాజ్యోతి)**

భువనగిరి పట్టణ ( ఐద్వా) అఖిలభారత మహిళా,మూడవ మహాసభ సుందరయ్య,విజ్ఞాన కేంద్రంలో కల్లూరి నాగమణి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి హాజరై మాట్లాడుతూ మహిళలు స్వేచ్ఛ సమానత్వం కోసం ఉద్యమించాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని కార్పోరేట్ ప్రయోజనాల కోసం మతో న్మాద,విధానాలను వేగవంతం చేస్తుంది అని అన్నారు. శ్రమ చేసే మహిళలను గౌరవించడం లేదని మహిళా హక్కులే మానవ హక్కుల లో భాగమే కానీ బిజెపి ప్రభుత్వం మనుధర్మ శాస్త్రాన్ని ముందుకు తీసుకొచ్చి మహిళా హక్కులను హరిస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను పూర్తిగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాయరాని,దాసరి మంజుల మాటూరి కవి,గద్దె లత గంధ మల్ల బాలమణి,సింగన బోయిన లావణ్య వల్దాసు జంగమ్మ,తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ పోరాటంలో గుత్తా సీతారాంరెడ్డి వీరమరణం పొందారు:సిపిఎం నాయకులు

**చిట్యాల సెప్టెంబర్ 18(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట కాలంలో మిలట్రీ



పోలీసుల కాల్పుల్లో గుత్తా సీతారాం రెడ్డి వీర మరణం పొందారని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ అన్నారు. చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలో బుధవారం రాత్రి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాల సందర్భంగా కా, గుత్తా సీతారాం రెడ్డి చిత్ర పటానికి ఆయన కుమారుడు, మాజీ మంత్రి గుత్తా మోహన్ రెడ్డి తో నగేష్ కలిసి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా జరిపిన మహత్తర పోరాటం లో పదిహేను వందల మంది చనిపోతే, పటేల్ సైన్యం వచ్చిన తరువాత చిన్న వయసులోనే సాయుధ రైతాంగ పోరాట దళ సభ్యుడిగా పని చేస్తూ పోలీసుల కాల్పుల్లో సీతారాం రెడ్డి చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ మంత్రి గుత్తా మోహన్ రెడ్డి మాట్లాడుతూ తన తండ్రి సీతారాం రెడ్డి గుర్తుగా ప్రతి సంవత్సరం సిపిఎం మండల నాయకులు ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయం అని అన్నారు. సిపిఎం నాయకులు కోరిన విధంగా తమ సొంత ఖర్చులతో కా, సీతారాం రెడ్డి విగ్రహాన్ని ఉరుమడ్ల లో త్వరలో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు ఐతరాజు నర్సింహా, గ్రామ శాఖ కార్యదర్శి బెలిజ మల్లయ్య, మాజీ యం పి టి సి మెంబర్ పోలగోని స్వామి, సీతారాం రెడ్డి మనుమరాళ్ళ డాక్టర్ భరినితి, డాక్టర్ ప్రణతి, వివిధ ప్రజా సంఘాల నాయకులు పాకాల దినేష్,కురుపటి లింగయ్య, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# సన్నాహక సభను విజయవంతం చేయండి

హాలియా,సెప్టెంబర్18(ప్రజా జ్యోతి) : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ముందు వికలాంగులకు ఒంటరి మహిళలకు ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్లు



మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 23 వ తేదీన హాలియా పట్టణంలో. నిర్వహించ తలపెట్టిన సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు డా. గోవిందు నరేష్ మాదిగ అన్నారు. గురువారం హాలియా పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో సాగర్ నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ వికలాంగుల హక్కుల పోరాట సమితి కార్యకర్తల సమావేశం అనుముల మండల ఇంచార్జ్ పోలేని యాదయ్య మాదిగ అధ్యక్షతన సమావేశం జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. వికలాంగులకు రూ. 6000 ఇతర చేయూత పెన్షన్ దారులకు రూ. 4000 లు ఇస్తానని హామీ ఇచ్చి 20 గడిచిన ఒక్క రూపాయి పెంచలేదని విమర్శించారు. .కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సమన్వయకర్త జానకి రామయ్య చౌదరి, ఎమ్మార్పీఎస్ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు ఇరిగి శ్రీశైలం,జిల్లా కార్యదర్శి తరి ఏడుకొండలు మాదిగ,విహెచ్పిఎస్ మహిళా అధ్యక్షురాలు చైతన్య రెడ్డి,ఎం ఎస్ పి జిల్లా అధికార ప్రతినిధి ముడుపు శ్రీనివాస్ మాదిగ,కార్యదర్శి వెంకటయ్య గార్లపాటి ప్రసాద్, గడుసు సైదిష్,ముత్యాలు,రాజీవ్, శ్రీను,బాలకృష్ణ,రాజు,పాపమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరికలు.....

## నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం



నల్గొండ సెప్టెంబర్ 18(ప్రజా జ్యోతి ప్రతినిధి): కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. బుధవారం కట్టంగూర్ మండలంలోని ఇస్మాయిల్ పల్లి గ్రామానికి చెందిన అలుగుబెల్లి శేఖర్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, నాయకులు సంపత్ రెడ్డి, యనమల నర్సింహా, పులిగిల్ల జహంగీర్, మేడబోయిన శంకర్, పులిగిల్ల జహంగీర్, మేడబోయిన శంకర్, పుల్లిగిల్ల పరుశురాములు, సోమనబోయిన నాగరాజు, యనమల సాగర్, పెంజర్ల నాగరాజు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి నేడు కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం..... ఈ కార్యక్రమంలో కట్టంగూర్ మండల మాజీ జడ్పీటీసీ మాద యాదగిరి, ఇస్మాయిల్ పల్లి మాజీ సర్పంచ్ పుల్లిగిల్ల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# వాల్ పోస్టర్లు అతికిస్తే జరిమానా తప్పదు

## మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ సురేష్

**కోదాడ టౌన్, సెప్టెంబర్ 18 ( ప్రజా జ్యోతి)**

గోడలపై, కరెంటు స్తంభాలపై, బహిరంగ ప్రదేశాలలో మున్సిపాలిటీ పర్మిషన్ లేకుండా వాల్ పోస్టర్లు అతికిస్తే జరిమానా తప్పదని మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ సురేష్ అన్నారు. కోదాడ పట్టణంలోని ఫ్లైఓవర్ పై పోస్టర్ లు అతికించిన రెండు షాపులకు రూ. 1000 చొప్పున పెనాల్టీ విధించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ... ఎట్టి పరిస్థితుల్లోను బహిరంగ ప్రదేశాల్లో గాని, ప్రభుత్వ భవనాల పైన గాని, ఎక్కడ కూడా ఎలాంటి వాల్ పోస్టర్లు, కరపత్రాలు అంటించకూడదని తెలిపారు. అతిక్రమించి పోస్టర్లు అతికించిన యెడల షాప్ యజమానులపై మున్సిపాలిటీ రూల్స్ ప్రకారం జరిమానాలు విధిస్తామని తెలిపారు.




# గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

**కోదాడ టౌన్ ,సెప్టెంబర్ 18 (ప్రజా జ్యోతి):**

గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన కోదాడ పట్టణ పరిధిలోని గుడిబండ రోడ్లో అరటికాయలు గోడం సమీపంలో బుధవారం రాత్రి చోటుచేసుకుంది స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం. కోదాడ మండలం కాపుగల్లు గ్రామానికి చెందిన కర్లపూడి శేఖర్ (30) పట్టణంలోని రూరల్ పోలీస్ స్టేషన్లో పని నిమిత్తం వచ్చి తిరిగి స్వగ్రామం క్రమంలో మార్గమధ్యలో గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో శేఖర్ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతున్ని పోస్టుమార్టం నిమిత్తం కోదాడ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. బంధువులు మాత్రం గుర్తు తెలియని వాహనం కాదని. మృతుడు ఓ కేస్ విషయంలో ప్రతి బుధవారం రూరల్ పోలీస్ స్టేషన్ కి వచ్చి సంతకం పెట్టి వెళ్తున్న క్రమంలో కేసు పెట్టిన వ్యక్తులే హత్య చేశారని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు.



# ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ..ఆర్డీవో శ్రీదేవి



**మునుగోడు, సెప్టెంబర్, 18,( ప్రజా జ్యోతి)**

మునుగోడు మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రాన్ని అకస్మిక తనిఖీ నిర్వహించిన చండూర్ ఆర్టీవో శ్రీదేవి యూరియ పంపిణీ కార్యకరమంను పర్యవేక్షణ చేసిన మాట్లాడుతూ ఎవరు అధైర్యపడద్దని ఊరియా తగినంత సరఫరా అవుతుందని ఊరిని తగిన మోతాదులు వాడాలని సూచించారు ఈ కార్యక్రమంలో మునుగోడు తాసిల్దార్ నేలపట్ల నరేష్ , వ్యవసాయఅధికారి పద్మజ, వ్యవసాయ విస్తరణ అధికారులు వహీద్, నికిల్, %ఉాూజూ% సిబ్బంది తదితరులుపాల్గొన్నారు.

# అర్హులందరికీ పట్టాదారు పాస్ పుస్తకాలు అందిస్తాం

### పాస్ బుక్ లేని రైతులకు మంజూరు అయ్యే విధంగా కృషి చేస్తాం ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి

నాగార్జునసాగర్ సెప్టెంబర్ 18 (ప్రజా జ్యోతి)
అర్హులైన పేద రైతు లందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం పట్టాదారు పాస్ పుస్తకాలను అందిస్తుందని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి అన్నారు. గురువారం సాగర్ లోని ఆయన నివాసంలో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ.కాంగ్రెస్ ప్రభుత్వం తిరుమలగిరి సాగర్ మండలాన్ని మాజీ మంత్రి జానారెడ్డి సలహా మేరకు భూభారతి పైలట్ ప్రాజెక్టు కింద ప్రతిష్టాత్మకంగా ఎంపిక చేసిందని గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాజకీయ నాయకుల అండతో సుమారు 3 వేల పైచిలుకు వ్యవసాయ భూమి సాగులో లేకున్నా పట్టాదార్ పాస్ బుక్ పట్టాలుగా చేసుకుని రైతుబంధు,రైతు భరోసా నిధులు కోట్ల రూపాయలు అవినీతికి పాల్పడితే దానిని చక్కదిద్దే ప్రయత్నంలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం భూసమస్యల పరిష్కారానికి దేశానికే మార్గదర్శంగా నిలిచే నూతన రెవెన్యూ చట్టాన్ని రూపొందించి ఈ పైలట్ ప్రాజెక్ట్ అమలు చేసిందని అన్నారు,3 వేలబోగస్ పట్టాలను తొలగించి కొత్త పట్టా పాస్ పుస్తకాలు మంజూరు అయ్యే విధంగా కృషి చేస్తున్నామని ఇప్పటికే చాలామంది రైతుల వివరాలు ఆన్లైన్ భూ భారతి రికార్డులో నమోదు చేయడం జరిగింది ఇంకా ఆన్లైన్లో నమోదు కాని రైతులు ఎవరైనా ఉంటే వారిని నమోదు చేస్తాం రైతులు ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని ఎన్నో ఏళ్లుగా సాగు చేసుకుంటు పట్టాదార్పాస్ బుక్ లేని రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలబడి వారికి ఈ రోజు పట్టాదార్ పాస్ పుస్తకం ఇస్తుందని మీడియా సమావేశంలో ఎమ్మెల్యే తెలిపారు,ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్,హాలియా మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి శేఖర్ రెడ్డి,డిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ గడ్డం సాగర్ రెడ్డి,రాజా రమేష్, తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.



# వైద్య రంగాన్ని బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యం

### అన్ని వర్గాల ప్రజలకు వైద్యులు మెరుగైన వైద్యం అందించాలి....
### ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి
### ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేసిన ఎంపీఎల్ కంపెనీని అభినందించిన ఎమ్మెల్యే వేముల వీరేశం



**చిట్యాల సెప్టెంబర్ 18(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

వైద్యారంగాన్ని మరింత బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. చిట్యాల మండలం వెలిమినేడు గ్రామం ప్రాథమిక వైద్య కేంద్రంలో ఎంపీఎల్ కంపెనీ సహకారంతో ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్ ను నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం తో కలిసి ఆయన ప్రారంభించారు. మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని, డాక్టర్లు అన్ని వర్గాల ప్రజలకు మంచి వైద్యం అందించాలి. ఎంపిఎల్ కంపెనీతో మాట్లాడి ఆర్ ఓ ప్లాంట్, వైద్య పరికరాలను ఏర్పాటు చేయించారని ఆయన కృషి చాలా గొప్పదన్నారు. ఈ సందర్భంగా ఎంపిఎల్ యాజమాన్యాన్ని అభినందించారు. ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మౌలిక వసతుల కల్పన కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ప్రతి సమస్య పరిష్కారం దిశగా సిఎస్ ఆర్ ఫండ్స్ ను మీ కంపెనీ పరిసరాల్లో ఉన్న గ్రామాలలో వసతులు అభివృద్ధి పై ఖర్చు చేయాలని అన్నారు. పిహెచ్ సి లో విద్యుత్ సమస్య, ఆస్పత్రి ముందు రిక్వెస్ట్ బస్ స్టాప్ ఏర్పాటు విషయమై ఎంపీ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులకు చరవాణిలో సమస్యను పరిష్కరించాలని కోరారు. శాసనసభ్యులు వేముల వీరేశం మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం ఎం పి ఎల్ పరిశ్రమ సహకారంతో నియోజకవర్గాల్లోని అన్ని మండలాల ప్రభుత్వ ఆసుపత్రులలో ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. అనంతరం చిట్యాల



పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో యాజమాన్యం ఏర్పాటుచేసిన ఆర్వో ప్లాంట్, వైద్య పరికరాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ జి కృష్ణా నాయక్, ఎంపీడీవో ఎస్పీ జయలక్ష్మి, ఐపీఎల్ చైర్మన్ రామ్ నిరంజన్ అగర్వాల్, సీఈవో హితీష్ కుమార్, అగర్వాల్, విపి అజయ్ కుమార్, జిఎంలు నరసింహారావు, సదన్ బాబు, చిట్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ నర్రా వినోదమోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి వెంకటరెడ్డి, వెలిమినేడు పిఎసిఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు పోకల దేవదాస్, వైద్యులు డా ఈసం వెంకటేశం,డా సత్య నరేష్, డా ఉబ్బు నరసింహ, డా లక్ష్మి, ఎంపీఎల్ ప్రతినిధులు కరుణాకర్, డేవిడ్ రాజ్, సాగర్ల నరేష్, ఆసిఫ్ వినయ్ రెడ్డి, నాయకులు పిశాటి బీష్మా రెడ్డి, బొంతల అంజిరెడ్డి, మారగోని ఆంజనేయులు గౌడ్, ఏర్పుల పరమేష్, అంతటి నరసింహ గౌడ్, సురకంటి సత్తిరెడ్డి, కొంపెల్లి వెంకటరెడ్డి, కోనేటి కృష్ణ, కోనేటి ఎల్లయ్య, ఎండి ఇబ్రహీం, ఎండి ఇమ్రాన్, గోలి గణేష్, అరూరి శ్రీశైలం, అంశాల శ్రవణ్, బైకాని స్వామి, ఆస్పత్రి సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# తిరుమలగిరి సాగర్ ఎంపీడీవో కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**నల్గొండ సెప్టెంబర్ 18(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

తిరుమలగిరి సాగర్ ఎంపీడీవో కార్యాలయం శిథిలావస్థలో ఉన్నందున నూతన కార్యాలయ భవన నిర్మాణానికి తక్షణమే ప్రతిపాదనలు పంపించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తిరుమలగిరి సాగర్ ఎంపిడిఓను ఆదేశించారు. గురువారం ఆమె నల్గొండ జిల్లా, తిరుమలగిరి సాగర్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. కాగా ఎంపీడీవో కార్యాలయం అన్ని గదులు శిథిలావస్థకు చేరుకొని విధులు నిర్వహించేందుకు ఇబ్బందులు ఉన్న నేపథ్యంలో ఎంపిడిఓ తో పాటు, సిబ్బంది ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, అన్ని గదులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ నూతన భవన నిర్మాణానికి గాను వెంటనే ప్రతిపాదనలు సమర్పించాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్, తదితరులు ఉన్నారు.



# తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో మండల మహాసభను జయప్రదం చేద్దాం.

**ొఆత్మకూర్ ఎం సెప్టెంబర్ 18(ప్రజా జ్యోతి)**

ఆత్మకూరు ఎం గౌడ సంఘం అధ్యక్షులు పంజాల నరసయ్య గౌడ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలోఈనెల 29న బుధవారం రోజున స్థానిక పిఎస్ గార్డెన్ లో నిర్వహించే సుదీర్ఘ చరిత్ర కలిగిన ఉద్యమ కెరటం మన కల్లుగీత కార్మిక సంఘం మండల నాలుగవ మహాసభ కరపత్ర ఆవిష్కరణ ఆత్మకూర్ మండల కేంద్రంలో ని గౌడ సంఘం కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలోగౌరవ అధ్యక్షులు గడ్డం దశరథ గౌడ్ రాష్ట్ర నాయకులు బీసుచందర్ గౌడ్ గౌడ సంఘం ముఖ్య నాయకులు నాతి రాజు గౌడ్ బొడిగ వెంకన్న పొనగాని జహంగీర్ రంగస్వామి బూడిది నాగరాజు, బత్తిని నరసింహ పరకాల వెంకటశ్వర్లు, పరకాల నర్సయ్య,నాతి బిక్షపతి ,పోతగాని మల్లేశం, చెరుకు శీను, పాల్గొన్నారు



# పి ఎం స్వానిధి తో వీధి వ్యాపారులకు మేలు

## ఈనెల 17నుండి అక్టోబర్ 2వరకు లోకకల్యాణ్ మేళా

### - మున్సిపల్ కమిషనర్ జి.శ్రీనివాస్

**మిర్యాలగూడ, సెప్టెంబర్ 18,( ప్రజాజ్యోతి ):**






ప్రధానమంత్రి స్ట్రీట్ వెండర్స్ ఆత్మ నిర్భర్ నిధి(స్వానిధి) తో వీధి వ్యాపారులకు మేలు జరుగుతుందని మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్ జి.శ్రీనివాస్ అన్నారు. గురువారం పట్టణంలోని స్థానిక మున్సిపల్ కార్యాలయం లో గురువారం పట్టణ స్థాయి బ్యాంకర్ల సమావేశము ఏర్పాటు చేయడం జరిగింది .ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మున్సిపల్ కమిషనర్ జి. శ్రీనివాస్ మాట్లాడుతూ బ్యాంకర్స్ పీఎం స్వానిధి ఋణముల అంశానికి సంబంధించి ప్రస్తుతము లోక కళ్యాణ్ మేళా క్యాంపులు ఈ నెల 17వ తారీకు నుండి అక్టోబర్ 2వ తారీకు వరకు నిర్వహిస్తున్నామన్నారు. ఈ క్యాంపుల్లో వీధి వ్యాపారులకు మొదటి విడత 15,000 రూపాయలు, రెండో విడత 25వేల రూపాయలు,మూడో విడత 50 వేల రూపాయలు రుణం మంజూరుచేయాలన్నారు. 50వేల రూపాయల రుణం తీరిపోయిన తర్వాత వ్యాపారులకు 30,000 రూపాయల క్రెడిట్ కార్డు ఇవ్వాలన్నారు. అదేవిధంగా బ్యాంకులలో ఉన్నటువంటి ఎన్ పి ఎ విషయంలో కూడా మున్సిపాలిటీ నుంచి పూర్తిగా సహకరిస్తామన్నారు.ఎన్ పి ఎ రిసోర్స్ పర్సన్స్, కమ్యూనిటీ ఆర్గనైజర్ల ద్వారా క్లియర్ చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మెప్మా టిఎంసి బక్కయ్య , కమ్యూనిటీ ఆర్గనైజర్లు శ్రీనివాస్, వెంకటేశ్వర్లు వివిధ బ్యాంకుల అధికారులు బి అజయ్, అనిల్ కుమార్ ,బి. రమేష్ ,నాగరాజు, వరప్రసాద్ శ్రీ హర్ష ,క్రాంతి కుమార్ ,సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం మండలస్థాయి శిక్షణ తరగతులను జయప్రదం చేయాలి




**వలిగొండ సెప్టెంబర్ 18(ప్రజాజ్యోతి ప్రతినిధి)**

ఈనెల 23,24 తేదీల్లో మండల కేంద్రంలో నిర్వహించనున్న సిపిఎం మండలస్థాయి రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామీ అన్నారు. గురువారం మండలకేంద్రంలో శిక్షణ తరగతుల బ్రోచర్ ఆవిష్కరించి మాట్లాడుతూ మండల కేంద్రంలో ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఈ నెల 23,24 తేదీలలో శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నామని ఈ శిక్షణా తరగతులకు రాష్ట్ర నాయకులు రానున్నారని, ఈ శిక్షణ తరగతుల్లో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలతో పాటు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల ఎత్తుగడలపై చర్చించి భవిష్యత్ కర్తవ్యాలను రూపొందిస్తామని అన్నారు. ఈ శిక్షణా తరగతులలో పార్టీ కార్యకర్తలు నాయకులు అధికసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మెరుగు వెంకటేశం, కొండే కిష్టయ్య, గర్దాసు నరసింహ, దొడ్డి బిక్షపతి, వేముల లక్ష్మయ్య, మంగ బాలయ్య, వేముల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# చిరుధాన్యాల వల్లనే ఆరోగ్యం-సురక్షితం



**ఆత్మకూర్ ఎం సెప్టెంబర్ 18 (ప్రజా జ్యోతి)**

ఆత్మకూర్ మండలం పల్లెపాడు గ్రామంలో పోషణ మాసం సందర్భంగా గురువారం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి హాజరైన ఐసీడీఎస్ సూపర్వైజర్ వాణిశ్రీ మాట్లాడుతూ చిరుధాన్యాలు శరీరానికి అత్యంత్య పోషక విలువలతో కూడిన ఆహారం ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు బాలింతలు చిరుధా న్యాలను ఆహారం లో భాగం చేసుకుంటే తల్లి - పిల్లల ఆరోగ్యం బాగుంటుందని రోగనిరోధక శక్తి పెరిగి అనారోగ్య సమస్యలు దూరమవుతుందని తెలిపారు.. కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు రవీందర్ రెడ్డి తారా కృష్ణ అంగన్వాడి ఉపాధ్యా యురాలు పి సరోజ ఆయా సంతోషి తదితరులు పాల్గొన్నారు.

# నేటి ఔట్సోర్సింగ్ ఉద్యోగుల చలో ప్రజా దర్బార్ విజయవంతం చేయాలి

## - ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సురేష్ నాయక్

**మిర్యాలగూడ, సెప్టెంబర్ 18,( ప్రజాజ్యోతి ):**

తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్నటువంటి రెండు లక్షల ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు పెండింగ్ లో ఉన్న జీతాలను వెంటనే విడుదల చేయాలని మరియు ఏజెన్సీలను ఎత్తివేసి కార్పొరేషన్ ఏర్పాటు చేసి, ఉద్యోగులందరికీ సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈనెల 19న చలో ప్రజా దర్బార్ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర నలుమూలలో ఉన్న అవుట్సోర్సింగ్ ఉద్యోగులందరూ హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సురేష్ నాయక్. గురువారం స్థానికంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి ఇప్పటి వరకు రాష్ట్రం లో అత్యధికంగా నష్టపోయిన వర్గం ఏదైనా ఉందంటే అది అవుట్సోర్సింగ్ ఉద్యోగులు మాత్రమే అన్నారు. ఎన్నో ఏళ్లుగా 10, 15 వేల జీతాలతోటి కుటుం బాలు గడవక ఆత్మహత్యలకు పాల్పడుతున్నా,రాష్ట్ర ప్రభుత్వానికి ఏ మాత్రం చలనం లేకపోవడం దురదృష్టకరమన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి వెన్నుదన్నుగా ఉండే ఔట్సోర్సింగ్ ఉద్యోగులను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోపట్టించుకోకపోవడం చాలా బాధాకరమైన విషయమన్నారు. ప్రభుత్వం వెంటనే ఔట్సోర్సింగ్ ఏజెంట్లను ఎత్తివేసి కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరికీ మినిమం టైమ్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.



# భువనగిరి లో పర్యటించిన పెప్సికో గ్లోబల్,ఇండియా బృందాలు

**భువనగిరి,సెప్టెంబర్ 18**

(ప్రజాజ్యోతి)బీబీనగర్ మండల కేంద్రం కొండమడుగు,గూడూరు గ్రామాలో పెప్సికో గ్లోబల్ ఇండియన్,బృందాలు పర్యటించారు సందర్భంగా ఆ సంస్థకు చెందిన సీఈవోలు స్వయంగా వారి బృందంతో గ్రామీణ ప్రాంతాల్లో జరుగుతున్న,అభివృద్ధి పనులను పరిశీలించి కొంత సేపు పలు విషయాలపై చర్చించి ఉన్నారు.ఈ సందర్భంగా పెప్సికో గ్లోబల్ సీఈవో రామన్ లగుర్త, పెప్సికో ఇండియన్ సిఈవో జాగృత్ కోటేచా పలువురు ని శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్ర మంలోఅన్నీరుద్. దక్షిణాది అధిపతి,తిరుపతి తెలంగాణ ఏఎస్ఎం.మధు ఏరియా ఇంచార్జులు సిలివేరు రాజు అబ్దుల్ రెహమాన్,రాజు వహీద పాల్గొనారు.



# కే హెచ్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మల్లరెడ్డి నారాయణ హాస్పటల్ సహకారంతో ఉచిత వైద్య శిబిరం

**ఆత్మకూర్ (ఎం) సెప్టెంబర్ 18 (ప్రజా జ్యోతి).**

ఆత్మకూరు మండలం తిమ్మాపురం గ్రామానికి చెందిన 82 మందికి బీపీ,షుగర్ పరీక్షలతో పాటు మోకాళ్లు,నడుము నొప్పులు,నరాల బలహీనత, గ్యాస్ ట్రబుల్,అల్సర్,దగ్గు, దమ్ము,సర్ది,గొంతునొప్పి,జ్వరం, రక్తహీనత వంటి అనారోగ్య సమస్యల కోసం 22 రకాల ఉచిత ఔషధాలు పంపిణీ చేశారు.హాస్పటల్ వైద్యులు మాట్లాడుతూ అవసరమైతే స్కానింగ్,ట్రీట్మెంట్,ఆపరేషన్లు కూడా పూర్తిగా ఉచితంగా అందిస్తామని తెలిపారు. ముఖ్యంగా చెవి,ముక్కు,గొంతు, థైరాయిడ్,గడ్డలు,కణుతులు, అపెండెక్స్,హెర్నియా,కంటి ఆపరేషన్లు,గర్భసంచి సమస్యలు,ఫ్యామిలీ ప్లానింగ్ వంటి శస్త్రచికిత్సలను ఉచితంగా చేయనున్నట్లు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలు వైద్య శిబిరంలో పాల్గొని వైద్య సేవలను సద్వినియోగం చేసుకున్నారు.



# ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే చర్యలు తప్పవు...! -తహసీల్దార్ రాగ్య నాయక్ -

**అడవిదేవులపల్లి, సెప్టెంబర్ 18,( ప్రజాజ్యోతి):**




ప్రభుత్వభూములను ఆక్రమిస్తే చర్యలు తప్పవని మండల తహసీల్దార్ రాగ్య నాయక్ హేచ్చరించారు. గురువారం మండలకేంద్రమైన అడవిదేవులపల్లి లోని వైకుంఠదామం సమీపంలోగల సర్వే నెంబర్ 435 లో గల దాదాపుగా 30 ఎకరాలు బీడు గా ఉన్న ప్రభుత్వ భూములను ఓ కబ్జా దారుడు జేసీబీ తో చదును చేయగా, సమాచారం అందుకున్న ఆయనసర్వేయర్,రెవిన్యూ సిబ్బంది తో కలిసి భూములను పరిశీలించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ రాగ్య నాయక్ మాట్లాడుతూ మండల కేంద్రనికి అతి దగ్గర లో ఉన్న వైకుంఠ దామం ప్రక్కన గల దాదాపు గా ఉన్న 30 ఎకరాల ప్రభుత్వ భూములను గ్రామం లోని నాయీబ్రాహ్మణ కులస్తులు కొందరు మంగలినాము గా నామకరణం చేసుకోని అట్టి భూములను ఆక్రమించి కబ్జాలు చేసేందుకు ప్రయత్నిస్తున్నారని, వారిపై కఠిన చర్యలు తీసుకొంటామని అన్నారు. ఈ భూములలో జేసీబీ లు, డోజర్లు యంత్రాలు వ%శీ%టివి పెట్టి చదును చేస్తే అటువంటి వాహనాలను సీజ్ చేస్తామని, కబ్జాదారులపై చట్ట పరమైన చర్యలు తీసుకొంటామని హెచ్చరించారు. 435 సర్వే నెంబర్ లో గల ఈ భూములపై ఏటువంటి భూ భారతి పట్టాదార్ పుస్తకాలు ఇవ్వబోమని తెలిపారు. కబ్జా దారుల పైరవీలకు ఆస్కారం లేదని ఎటువంటి వారికైనా ఈ భూములపై పట్టాలుఇవ్వమని తెలిపారు. గ్రామానికి దగ్గర గా ఉన్న ఈ 30 ఎకరాల భూములు ప్రభుత్వ అవసరాలకు వినియోగించుకొంటామని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆర్. ఐ, సర్వేయర్లు, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో మహిళలకు వైద్య శిబిరం



**గుండాల సెప్టెంబర్ 18 (ప్రజా జ్యోతి) :**

ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో మహిళలు విద్యార్థులు ఆరోగ్యంగా ఉండి వ్యక్తిగత శుభ్రత పాటించాలని మండల వైద్యాధికారి ప్రవీణ్ కుమార్ అన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలు ఆరోగ్య పరిరక్షణ పోషకాహారం సురక్షిత ప్రసవాలు రక్తహీనత నిర్మూలన మహిళా ఆరోగ్యం పై అవగాహన కలిగి ఉండాలని అన్నారు గర్భిణీ స్త్రీలు వైద్య పరీక్షలు చేయించుకొని అవసరమైన జాగ్రత్తలు పాటించాలని ప్రతి ఒక్కరూ రక్తహీనత అమీనియా నివారణ చర్య తీసుకోవాలని అన్నారు తల్లిపాలు ప్రాముఖ్యత బాలల పోషణ పై అవగాహన కల్పిస్తున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో డాక్టర్ స్వప్న స్త్రీల వైద్య నిపుణులు డాక్టర్ కౌశిక్ కుమార్ చర్మవ్యాధి నిపుణులు డాక్టర్ ప్రీతి సరూప మానసిక వైద్య నిపుణులు సిహెచ్ఓ వెంకటేశం పిహెచ్ఎన్ వినయ్ కుమారి హెల్త్ అసిస్టెంట్ రవి పారాసిస్టు ఏఎన్ఎం ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక వైద్య శిభిరం లో 56 మంది కి వైద్యం, మందులు పంపిణి



**పాలకవీడు, సెప్టెంబర్ 18(ప్రజా జ్యోతి):**

ఆరోగ్య మహిళ శక్తి వంతమైన కుటుంబం,అనే కార్యక్రమం లో భాగంగా గురువారం రోజు నేరేడుచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో నిర్వహించిన ప్రత్యేక వైద్య శిబిరంలో డా. నరేష్ చిన్న పిల్లల వైద్య నిపుణులు, డా.పున్న నాగినిమండల వైద్య అధికారి పాల్గొని దాదాపు 56 మంది పిల్లలు, స్త్రీ లకు వైద్య పరీక్షలు నిర్వహించి వారికి కావలసిన మందులు అందచేశారు. ఈ కార్యక్రమం లో సి హెచ్ ఓ సల్వాది శ్రీనివాస్, సూపర్ వైజర్ ధనమ్మ, వెంకటేశ్వర్లు,డి ఈ ఓ జ్యోతి, ఎ ఎన్ ఎం రేణుక పాల్గొన్నారు.

## విద్యతోనే జీవితం ఆనందమయం



**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 18 (ప్రజాజ్యోతి)**

విద్యతోనే జీవితం ఆనందంగా ఉంటుందని ప్రతి ఒక్క విద్యార్థి మంచిగా చదువుకోవాలని ఎస్.సేవా ఫౌండేషన్ చైర్మన్ ఎమ్. ఏ. బేగ్ కోరారు. మండల పరిధిలోని ఇంద్రియాల గ్రామంలో గురువారం రోజున ఎస్.సేవా ఫౌండేషన్ హైదరాబాద్ ఆధ్వర్యంలో ప్రభుత్వ యూపీఎస్, జడ్పీహెచ్ఎస్ పాఠశాలలోని విద్యార్థలకు నోట్ బుక్స్, స్టేషనరీ, ఎక్సమ్ పాడ్స్, కిట్స్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ ఎమ్. ఏ. బేగ్, కోటక్ బ్యాంకు మేనేజర్ శ్రీను, యూపీస్ హెచ్ఎం, బిక్షం రెడ్డి, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు వందన, విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమం కై నీ వితరణ కావాలి స్ఫూర్తి దాయకం...!

## ఎమ్మెల్యే బిఎల్ఆర్ దాతృత్వానికి ఉపముఖ్యమంత్రి భట్టి అభినందన

**మిర్యాలగూడ, సెప్టెంబర్ 18,( ప్రజాజ్యోతి ):**

ప్రజా సంక్షేమమే పరమావధిగా పనిచేస్తున్న మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) రైతుల సంక్షేమం కోసం తన కుమారుడి రిసెప్షన్ కోసం ఖర్చు చేయాలనుకున్న రెండు కోట్ల రూపాయలను ముఖ్యమంత్రికి విరాళంగా అందజేయడం పై హర్షం వ్యక్తం చేస్తూ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గురువారం ఎమ్మెల్యే బిఎల్ఆర్ ను ప్రత్యేకంగా అభినందించారు. ప్రజాభవన్ లో మర్యాదపూర్వకంగా మంత్రి భట్టి ని ఎమ్మెల్యే బిఎల్ఆర్ కలిశారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఇది చాలా శుభ పరిణామని అన్నారు. ఇదే స్ఫూర్తితో ప్రజా సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిరుమర్రి కృష్ణయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొదిల శ్రీనివాస్, మిర్యాలగూడ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, వీర్లపాలెం తాజా మాజీ సర్పంచ్ చల్లా అంజిరెడ్డి తదితరులు ఉన్నారు.



# ఆపదలో ఉన్న వారికి అండగా సీఎం సహాయనిధి

## తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

నల్గొండ సెప్టెంబర్ 18(ప్రజా జ్యోతి ప్రతినిధి): ఆపదలో ఉన్నవారికి సీఎం సహాయనిధి అండగా ఉంటుందని తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన సీమ రాములు, సీమ స్వామి ఇటీవల అనారోగ్యానికి గురై ఓ ఆసుపత్రిలో చికిత్స పొందారు. అధిక వైద్య ఖర్చులు భరించలేకపోవడంతో సంబంధిత బిల్లులతో బాధితులు మండలి చైర్మన్ వద్ద సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నారు. దీంతో సీమ రాములుకు రూ. 36వేలు, సీమ స్వామికి రూ. 17వేల విలువైన చెక్కు మంజూరైంది. ఈ చెక్కును నల్గొండలోని తన క్యాంపు కార్యాలయంలో గురువారం లబ్ధిదారులకు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉండి ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటూ.. ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. అర్హులైన ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ చైర్మన్ రాచకొండ కిష్టయ్య, బొడిగె రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



# ఎఫ్ టి ఎల్ పరిధిలో చేపడుతున్న నిర్మాణాలను తొలగించాలి

- చెరువు లో మట్టిని నింపిన వారిపై చర్యలు తీసుకోవాలి

- గోరెంకల నరసింహ

**చౌటుప్పల్, సెప్టెంబర్ 18 ( ప్రజా జ్యోతి )**



: చెరువు ఎఫ్ టి ఎల్ పరిధిలో మట్టి పోసి అక్రమంగా చేపడుతున్న నిర్మాణాలను తొలగించాలని మత్స్య కార్మిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు గోరెంకల నరసింహ అన్నారు. గురువారం చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగారం చెరువును స్థానిక మత్స్య కార్మికులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...దేవలమ్మ నాగారం చెరువు ఎఫ్ టి ఎల్ లోపల మత్స్య కార్మికులకు జీవనాధారమైన చెరువులోకి వర్షపు నీరు రాకుండా మట్టిని నింపుతూ వ్యవసాయ పొలాలను ఏర్పాటు చేస్తున్నారని ఆరోపించారు. చెరువులో మట్టిని నింపి వ్యవసాయ పొలాలు ఏర్పాటు చేయడం వల్ల నీటి మట్టం తగ్గి మత్స్య కార్మికులు జీవనోపాధి కోల్పోతారన్నారు. తక్షణమే ఇరిగేషన్ అధికారులు స్పందించి మత్స్య కార్మికులకు జీవనాధారమైన చెరువులోకి నీళ్లు రాకుండా అడ్డుకట్టలేసి నిర్మించిన వ్యవసాయ పొలాలను తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దమ్మ దేవాలయం కమిటీ చైర్మన్ జెనమోని రామకృష్ణ, కానుగు జంగయ్య, గట్టు సత్యనారాయణ, గట్టు మల్లేష్, గట్టు లింగస్వామి, గట్టు అశోక్, గట్టు కిరణ్, గట్టు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# వలిగొండ కస్తూర్బా గాంధీ పాఠశాలలో లీగల్ క్లినిక్ ఏర్పాటు

- హాజరైన లీగల్ సెల్ సభ్యులు బత్తుల గణేష్



**వలిగొండ సెప్టెంబర్ 18(ప్రజాజ్యోతి ప్రతినిధి)**

వలిగొండ మండల పరిధిలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం లోతుకుంట నందు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలనుసారం, స్పెషల్ ఆఫీసర్ టీ దుర్గ సమక్షంలో మండల న్యాయ సేవా అధికార సంస్థ రామన్నపేట అధ్వర్యంలో లీగల్ టీమ్ సభ్యులు బత్తుల గణేష్ పాఠశాలలో లీగల్ ఎయిడ్ క్లినిక్ ఏర్పాటు చేసి, విద్యార్థులకి అవగాహన కల్పించారు. విద్యార్దులు దసరా సెలవుల సందర్బంగా ఇంటికి వెళ్ళిన క్రమంలో పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విద్యార్దులు చదువు తో పాటు చట్టాలపై అవగాహన ఉండాలని, బయట సమాజంలో బాలికల పట్ల ఎన్నో రకాల అగత్యాలు జరుగుతున్న తరుణంలో ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యత, అవగాహన ముఖ్యం అని అన్నారు. విద్య హక్కు చట్టం, పోక్సో చట్టం, మాదక ద్రవ్యాలు, చెడు వ్యసనాలు, బాల కార్మికుల చట్టాలు, బాల్య వివాహాలు, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం, విద్యార్దులు పాల్గొన్నారు.

# ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ ఆశయా సాధనకు కృషి

- నూతన అధ్యక్షులు కోడి బాలరాజ్

ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ యువజన సమాఖ్య నూతన కమిటీ ఎన్నిక

**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 18 (ప్రజాజ్యోతి)**





ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ ఆశయా సాధనకు ప్రతి ఒక్కరం నిరంతరం కృషి చేస్తామని అధ్యక్షులు కోడి బాలరాజ్ అన్నారు. భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలోని గురువారం రోజున కెపీ రమాదేవి ఫంక్షన్ హాల్లో ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ యువజన సమాఖ్య 15వ వార్షిక సర్వసభ్య సమావేశం నిర్వహించారు. అలాగే నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులుగా కోడి బాలరాజ్, గౌరవ అధ్యక్షులు తుమ్మ అంబదాసు, ఉపాధ్యక్షులు చిట్టి మల్ల ఐలయ్య, కేమ విష్ణుమూర్తి, ప్రధాన కార్యదర్శి సకినాల నాగయ్య, సహాయ కార్యదర్శి పూన్న యాదగిరి, మేకం పాండు, కోశాధికారి ఆడపు భాస్కర్, కార్యవర్గ సభ్యులు భోగ సత్యనారాయణ, కురివి గోవర్ధన్, గుజ్జ శ్రీనివాస్, బడుగు లక్ష్మణ్, భోగ యాదగిరి, పూన్న నాగేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో మార్కండేయ స్వామి దేవాలయ చైర్మన్ సీత సత్యనారాయణ, మాజీ కౌన్సిలర్లు భోగ భానుమతి విష్ణు, దేవరాయ కుమార్, తెలంగాణ పద్మ బ్రాహ్మణ పురోహిత సంఘం రాష్ట్ర అధ్యక్షులు రుద్ర పాండురంగ శాస్త్రి, మార్కండేయ స్వామి దేవాలయ మాజీ చైర్మన్ కర్నాటి పాండు, మాజీ అధ్యక్షులు రుద్ర శ్రీశైలం, జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయులు చిలువేరు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల అభివృద్ధికి దాతల సహకారం అమోఘం

**పెన్ పహాడ్ సెప్టెంబర్ 18(ప్రజా జ్యోతి):**

మండల పరిధిలోని దోస పహాడ్ ప్రాథమికోన్నత పాఠశాల అభివృద్ధి కొరకు సహకరిస్తున్న దాతల కృషి అమోఘమని ఎంపీడీవో అవి రెండ్ల జానయ్య తెలిపారు. పెన్ పహాడ్ మండలం దోసపహడ్ ప్రాథమికోన్నత పాఠశాలలో అదే గ్రామానికి చెందిన కీర్తిశేషులు కొండేటి లింగారెడ్డి రామాంజమ్మ. దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారుడు.కొండేటి జానకిరెడ్డి ఆధ్వర్యంలో కళావేదిక (స్టేజీ )నిర్మాణానికి భూమి పూజ చేసి శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన మాట్లాడారు.పాఠశాలలో కళావేదిక నిర్మాణం చేపడుతున్న దాత కొండేటి జానకిరెడ్డి ని ఇటీవల బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయుడు రాతి కింది వెంకటేశ్వర్లును ఎంపీడీవో జానయ్య. ఎంఈఓ యన్ రవి.మండల నోడల్ ఆఫీసర్ వస్రాం నాయక్. ప్రధానోపాధ్యాయుడు నరసయ్య శాలువా కప్పి అభినందించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మామిడి వెంకటయ్య. ఉపాధ్యాయులు రాతికింది వెంకటేశ్వర్లు.



విజయ కుమారి. వై వెంకన్న. విప్లవ కుమార్. కళ్యాణి మాజీ సర్పంచ్ దొంగరి సుధాకర్. మదన్.గ్రామ పురోహితుడు ఇరువంటి యాదగిరి లక్ష్మీనరసింహ శాస్త్రి.గ్రామ ప్రజలు. విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పోషణ మాసం... ఆరోగ్య రక్షణే లక్ష్యం

హాలియా,సెప్టెంబర్18(ప్రజా జ్యోతి) : మాత శిశు సంపూర్ణ ఆరోగ్య రక్షణే లక్ష్యంగా రాష్ట్ర సర్కార్ ముందుకెళ్తుందని ఇందుకోసం ప్రతి సంవత్సరం పోషణ్ అభియాన్ పేరిట మాసోత్స వాలను నిర్వహిస్తున్నదని జిల్లా శిశు సంక్షేమ అధికారిణి కృష్ణవేణి అన్నారు.గురువారం హాలియా సెక్టార్ పరిధిలో పోషణ మాసంలో భాగంగా హాలియా -2 అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా శిశు సంక్షేమ అధికారిణీ కృష్ణవేణి ప్రాజెక్ట్ అధికారిణి ఉదయ శ్రీ లు హాజరై తల్లులకు కిశోర బాలికలకు నిత్యం తీసుకునే ఆహార పదార్థాలపై అవగాహన కల్పించారు.భోజనంలో చక్కర నూనె పదార్థాలను తక్కువ మోతాదులో ఉపయోగించాలని లేనట్లయితే అనర్థాలు ఎదురవుతాయని తెలిపారు. గర్భిణీలు బాలింతలు కిశోర బాలికలకు తగు సూచనలు తీసుకోవాల్సిన ఆహార పదార్థాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సూపర్వైజర్ కే. రమాదేవి,భవిత,వాణి,వజ్రమ్మ, విజయ,నర్మద,మంగమ్మ, శంకరమ్మ తదితరులు పాల్గొన్నారు.



## గూడూరు అంజిరెడ్డి కుటుంబాన్ని పరామర్శించి న చలమల కృష్ణారెడ్డి

**సంస్థాన్ నారాయణపురం,**

సెప్టెంబర్ 18, (ప్రజాజ్యోతి) : సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో రిటైర్డ్ ఉపాధ్యాయుడు గూడూరు అంజిరెడ్డి సతీమణి జయమ్మ మృతి చెందడంతో గురువారం ఆ కుటుంబాన్ని పరామర్శించారు. విజయమ్మ మృతదేహం పై పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంజిరెడ్డి కుటుంబానికి ధైర్యం చెప్పారు. అనంతరం ఇటీవల గాయపడ్డ కాంగ్రెస్ నాయకుడు బైకని నరేందర్ యాదవ్ ను ఇంటికి వెళ్లి పరామర్శించారు. స్థానిక చౌరస్తాలో ఆగి ప్రజలను, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలను కలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రాసమల్ల యాదయ్య, చిలువేరూ నరసింహ, చెక్క నరసింహ, రతిపల్లి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



# బాల్య వివాహ బాధితులకు అండగా ఉందాం

పెన్ పహాడ్ మండలం సెప్టెంబర్ 18(ప్రజా జ్యోతి)




:బాల్య వివాహ బాధితులకు అండగా ఉందామని యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ (ఎయిడ్)సంస్థ మండల కమ్యూనిటీ సోషల్ మొబిలైజర్ ఒగ్గు సోమన్న అన్నారు. మండల పరిధిలోని అనాజిపురం మోడల్ స్కూల్ లో ప్రిన్సిపల్ కోడి లింగయ్య అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో సోమన్న మాట్లాడుతూ అనుకోకుండా బాల్య వివాహం బారిన పడినటువంటి వారికి మనమందరం కలిసి అండగా ఉండాలని, వారికి భరోసాని ఇవ్వాలని పిలుపునిచ్చారు.వారియొక్క గొంతును,వారి యొక్క బాధను ప్రపంచానికి తెలిసేలా ప్రచారం నిర్వహించాలని కోరారు.బాల్య వివాహం చేస్తున్నవారు తప్పనిసరిగా వారి పిల్లల యొక్క భవిష్యత్తు గురించి పునరాలోచించాలని సూచించారు.ఎక్కడైనా బాల్యవివాహాలు జరుగుతున్నట్లుగా తెలిస్తే వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కు లేదా 100 కు ఫోన్ చేసి సమాచారం అందించాలని కోరారు బాల్యవివాహాల సమూల నిర్మాణ నిర్మూలనకు నిరంతరం అవగాహన కార్యక్రమాలు సంస్థ తరఫున నిర్వహిస్తున్నామని తెలిపారు 2030వ సంవత్సరం కల్లా బాల్య వివాహాలు లేని భారతదేశంలో చూడడమే లక్ష్యంగా ముందుకు వెళ్దామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఎయిడ్ సంస్థ సభ్యులు పి. ఎలేందర్, వెంకటేష్, సుజాత, ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యాధులు ప్రబలకుండా ఫాగింగ్ చేయించిన మాజీ కౌన్సిలర్



భువనగిరి,సెప్టెంబర్ 18

(ప్రజాజ్యోతి)భువనగిరి పట్టణంలోని 30 వ వార్డు పహాడినగర్ లో గత కొన్ని రోజులుగా వైరల్ ఫీవర్ జ్వరాలతో,ఇబ్బందులు పడుతున్న వార్డు ప్రజలు.గ్రహించిన వార్డు మాజీ కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మొహమ్మద్ లయిక్ అహ్మద్, మునిసిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లి దోమల నివారణకై మున్సిపల్ అధికారులతో మాట్లాడి గత కొన్ని రోజుల క్రితం స్ప్రే తో పాటు ఫాగింగ్ చేయించడం జరిగింది.

# బి ఎల్ ఆర్ పై కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ కేటీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం చేసిన కాంగ్రెస్ నాయకులు

మిర్యాలగూడ, సెప్టెంబర్ 18,( ప్రజాజ్యోతి ):




ప్రజా సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తున్న సామాజిక సేవకుడైన మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) పై యూరియా పక్కదారి పట్టించాడంటూ అసత్య ఆరోపణలు చేసిన కేటీఆర్ వ్యాఖ్యలను నిరసిస్తూ గురువారం పట్టణంలో 25 అపార్ట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బంటు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేస్తూ,కేటీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ స్వతహాగా రైతు కుటుంబం నుంచి వచ్చిన బి ఎల్ ఆర్ కు రైతు కష్టాలు తెలుసునని, అందుకే గతంలో రైతులు పడుతున్న ఇబ్బందులు చూడలేక అనేక రకాలుగా సేవా కార్యక్రమాలు చేపట్టారని అన్నారు. ఇప్పుడు కూడా యూరియా కోసం రైతులు పడుతున్న కష్టాలను చూసి చలించిపోయి, తన కుమారుడి వివాహ రిసెప్షన్ రద్దు చేసుకొని, రిసెప్షన్ వేడుకులకు ఖర్చుపెట్టి రెండు కోట్ల రూపాయల చెక్కును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అందజేసి రైతు సంక్షేమం కోసం ఖర్చు పెట్టాలని కోరిన మహోన్నత వ్యక్తి బిఎల్ఆర్ అని అన్నారు. బిఎల్ఆర్ పై అసత్య ఆరోపణలు చేస్తే కాంగ్రెస్ కార్యకర్తలు సహించబోమని, తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఖాజా, రాము, వినోద్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# ఆటోను ఢీ కొట్టిన బొలెరో వాహనం

## నలుగురికి గాయాలు

నాగార్జునసాగర్ సెప్టెంబర్ 18 (ప్రజా జ్యోతి)

ఆటోను బొలెరో వాహనం ఢీ కొట్టిన సంఘటన గురువారము పైలాన్ కాలనీ హిల్ కాలనీ మధ్యలో ఉన్న లీకేజీ వాటర్ ప్రాంతంలో జరిగింది ఈ ఘటనలో నలుగురికి గాయాలుగా చికిత్స నిమిత్తం నాగార్జునసాగర్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు.నాగార్జునసాగర్ పట్టణ ఎస్ ఐ ముత్తయ్య తెలిపిన వివరాల ప్రకారం ఉదయం 11:30 గంటలకు హిల్ కాలనీ వైపు నుండి వెళ్తున్న ఆటోను మాచర్ల వైపు నుండి వస్తున్న బొలెరో వాహనం అతివేగంగా నడిపి టక్కరి ఇవ్వగా ఆటోలో ప్రయాణిస్తున్న ప్రయాణికులకు గాయాలయ్యాయి క్షత గాత్రులు వివరాలు బాలు నాయక్ 58 సంవత్సరాలు మల్లేశ్వరి 30 సంవత్సరాలు ఆటో డ్రైవర్ రవి నాయక్ 30 సంవత్సరాలు మరియు విగ్నేష్ రెండు సంవత్సరాలకు గాయాలు అయ్యాయి. ఇట్టి సంఘటనపై ఫిర్యాదు అందుకున్న విజయపురి టౌన్ ఎస్ ఐముత్తయ్య కేసు నమోదుచేసిదర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు



# ప్రధాని మోడీ 75 వ జన్మదినం సందర్భంగా...ఆంజనేయ స్వామి దేవాలయం లో బిజెపి స్వచ్ఛభారత్

సంస్థాన్ నారాయణపురం,

సెప్టెంబర్ 18, (ప్రజాజ్యోతి) : భారత ప్రధాని మోడీ 75వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని ఆంజనేయ స్వామి దేవాలయంలో బీజేపీ నాయకులు స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. గురువారం బిజెపి నాయకులు కార్యకర్తలు ఆంజనేయ స్వామి దేవాలయం ప్రాంగణంలో పేరుకుపోయిన చెత్తాచెదారం, గడ్డి, పిచ్చి మొక్కలను తొలగించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వీరారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి అధ్యక్షుడు సుర్వి రాజు గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు బచ్చన బోయిన దేవేందర్ యాదవ్, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి జక్కలి రాజు యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి బండమీది కిరణ్, ఉపాధ్యక్షుడు సంపతి సుధాకర్ రెడ్డి, వెలిజాల శ్రీను, నర్రి నరసింహ పాల్గొన్నారు.



# విద్యుత్ఘాతంతో పాడి గేదె మృతిః

నిడమానూరు, సెప్టెంబర్ 18(ప్రజాజ్యోతి):విద్యుత్ఘాతంతో పాడి గేదె మృతి చెందిన సంఘటన నిడమనూరు ముకుందాపురం గ్రామానికి చెందిన రామ్ సైదయ్య తన యొక్క గేదెలను మేపటానికి సాగర్ ఎడమ కాల్వ ప్రక్కన ఉన్న ఏనె దగ్గర గేదెలను మేపుతున్నారు.మేసే క్రమంలో గేదె అక్కడ ఉన్న ట్రాన్స్ఫార్మర్ దగ్గర వెళ్లగానే అక్కడ ఉన్న ట్రాన్స్ఫార్మర్ తీగలు ప్రమాదవశాత్తు గేదెపై పడడంతో అక్కడిక్కడే మరణించింది .ఈ విషయాన్ని వెంటనే నిడమనూరు మండల విద్యుత్ శాఖ ఏఐకి సమాచారం తెలియపరిచారు.గేదె మృతి చెందిన రైతు కుటుంబానికి వెంటనే ప్రభుత్వం నష్టపరిహారం పంపిణీ చేయాలని కోరారు.



# లింగాల గ్రామంలో రెండు కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న గ్రామ దేవతల దేవాలయాలు



**పెన్ పహాడ్ సెప్టెంబర్18 (ప్రజా జ్యోతి):.**

మండల పరిధిలోని లింగాల గ్రామంలో రెండు కోట్ల రూపాయల వ్యయంతో నూతనంగా గ్రామ దేవతలు గల దేవాలయాలను నిర్మిస్తున్నట్లు గ్రామ శివాలయ కమిటీ చైర్మెన్.రిటైర్డ్ ఏఎస్ఐ దాచేపల్లి సుధాకర్.గ్రామ పురోహితుడు శ్రీ ఇరువంటి సత్యనారాయణ శర్మ లు తెలిపారు. లింగాల గ్రామంలో నూతనంగా నిర్మాణాల్లో ఉన్న శ్రీ పార్వతీ సమేత రామలింగేశ్వర భక్తాంజనేయ స్వామి దేవాలయమును గురువారం వారు పర్యవేక్షించి మాట్లాడారు. రాతి శిల్పాలతో దేవత మూర్తులను చెక్కిస్తున్నట్లు వారు తెలిపారు. గ్రామంలో ఈ దేవాలయం గాక ముత్యాలమ్మ. మారెమ్మ. అంకమ్మ.కోట మైసమ్మ. బొడ్రాయి.ధ్వజ స్తంభాలు. నిర్మాణంలో ఉన్న వీటికి దాతలు సహకరిస్తున్నట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో. దేవాలయ కమిటీ సభ్యులు మాజీ సర్పంచ్ లు మామిడి వెంకన్న. జూకూరి మాల్యావతి అంజయ్య. సభ్యులు జూకూరు గాంధీ. సురభి నాగరాజు. డాక్టర్ అంజయ్య. మల్లెపల్లి దుర్గారావు. ఆంజనేయ చారి.మామిడి చంద్రం.బొల్లం నాగరాజు. లోడింగి బాలు. ఇంజమూరు సోమయ్య. బట్టుపల్లి సైదులు. ముదిగొండ లక్ష్మీనరసయ్య. పాల్గొన్నారు.

## తెలంగాణ సాంస్కృతిక శాఖ నూతన డైరెక్టర్ ఏనుగు నరసింహారెడ్డి ఎంపిక పట్ల హర్షం

మఠంపల్లి సెప్టెంబర్ 18 ప్రజా జ్యోతి

మఠంపల్లి మండల కేంద్రంలో కళాకారుడు డాక్టర్ గుంటి పిచ్చయ్య స్థానిక పత్రిక విలేకరుల మాట్లాడుతూ మహబూబ్నగర్ అదనపు కలెక్టర్ గా విధులు నిర్వర్తిస్తున్న డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డిని తెలంగాణ భాష సాంస్కృతిక శాఖ డైరెక్టర్ సంచాలకులుగా ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసిన సందర్భంగా కళాకారులు సాహితీవేత్తలు అభినందనలు తెలియజేశారు. పేద కళాకారులను ఆదరించడం గ్రామస్థాయి కళాకారుల నుండి నియోజకవర్గ స్థాయి కళాకారులనుండి జిల్లా స్థాయి కళాకారుల నుండి రాష్ట్రస్థాయి కళాకారులుగా తయారు చేసి మట్టిలోని మాణిక్యాలను వెలికి తీసి భాషా సాంస్కృతిక శాఖలో భాగస్వాములను చేస్తారని కళాకారులు సాహితీవేత్తలు ఎదురుచూస్తున్నారు డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి కి సాంస్కృతిక శాఖలో అనేక సమస్యలు స్వాగతం పలుకుతున్నాయని రవీంద్ర భారతిని సక్రమ మార్గంలో పెట్టాలి బూజు పట్టిన తెలుగు లలితా కళాతోరణాన్ని కళకళలాడించల్లని మ్యూజిక్ కళాశాలలైతే విద్యార్థులు లేక వెలవెలబోతున్నాయని కొంతమంది ఉపాధ్యాయులకు కొన్ని నెలలుగా జీతాలు లేవు కళాకారులకు ప్రదర్శన లేక కొన్ని ఏళ్లుగా బాధపడుతున్నారు.ఇవన్నీ డాక్టర్ నరసింహారెడ్డి చక్క పెడతారని ఆశిస్తున్నారు.సాంస్కృతిక శాఖకు పునర్జీవనం తీసుకురావాలి సాంస్కృతిక శాఖ తిరిగి కళకళలాడాలి యువ భారతి సాహిత్య సాంస్కృతిక కళా సమితి అధ్యక్షులు మరియు విశ్వ సాహితీ తెలంగాణ రాష్ట్ర నాటక రంగ అధ్యక్షులు మరియు అభినవ అంబేద్కర్ డాక్టర్ గుంటి పిచ్చయ్య ఈ సందర్భంగా చెప్పారు.




# సాదా బైనామా ధరఖాస్తుల విస్తృత పరిశీలన

### జిల్లా అదనపు కలెక్టర్ కే.సీతారామారావు

**సూర్యాపేట కలెక్టరేట్,సెప్టెంబర్ 18 (ప్రజాజ్యోతి):**

భూ భారతి చట్టం సాదా బైనామా దరఖాస్తుల పరిశీలన గురించి గురువారం ఆర్డీఓ లతో,తహసీల్దార్లతో రెవిన్యూ అంశాలపై వెబెక్స్ ద్వారా అదనపు కలెక్టర్ వీడియో కాన్ఫిరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం జూన్,2 2014 కు ముందు సాదా కాగితం ద్వారా కొనుగోలు చేసి 2020 అక్టోబర్ లో మీ-సేవ ద్వారా ఆన్లైన్ లో దరఖాస్తు చేసి వుండి,గత 12 సంవత్సరాలుగా భూమిని సాగు చేస్తున్న వారివి మాత్రమే పరిశీలించాలని ఆదేశించారు.తహసీల్దార్లు రెవిన్యూ గ్రామాల వారీగా దేవదాయ, వక్ఫ్,ఇరిగేషన్, రోడ్లు,ఇంకా వివిధ శాఖలకు చెందిన ప్రభుత్వ భూముల వివరాలతో కూడిన 22- ఏ రిజిస్టర్ ను త్వరగా సమర్పించాలని, అలాగే అన్ని రకాల ప్రభుత్వ భూములను జియో ఇన్ఫర్మేషన్ సిస్టం ద్వారా సర్వే చేసి అక్షాంశాలు, రేఖాంశాలతో కూడిన సరిహద్దులతో భూమి పటం తయారు చేయాలని సూచించారు.ఈ విడియో కాన్ఫిరెన్స్ లో ఆర్డీఓ లు,తహసీల్దార్ లు,ఈ సెక్షన్ సూపరిటీడెంట్ సాయి గౌడ్,డి టి వేణు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.






# ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రోటోకాల్ పాటించాలి




**సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 18(ప్రజాజ్యోతి):**

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో సీఎం రేవంత్ రెడ్డి,జిల్లా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చిత్రపటాలను తప్పనిసరిగా ఉంచాలని సూర్యాపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంజద్ అలీ,మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్ అన్నారు.గురువారం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి పోలగాని బాలు గౌడ్,ఐఎన్ టియుసి పట్టణ అధ్యక్షులు రెబల్ శ్రీనుతో కలిసి పాల్గొని మాట్లాడారు.ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం అనేది ప్రభుత్వం ఎమ్మెల్యేల కోసం కట్టించిన కార్యాలయమని,అది ప్రైవేట్ ఆస్తి కాదన్నారు.క్యాంపు కార్యాలయంలో ప్రోటోకాల్ పాటిస్తూ సీఎం రేవంత్ రెడ్డి,జిల్లా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చిత్రపటాలను తప్పనిసరిగా ఉంచాలని తెలిపారు.సీఎం,మంత్రి చిత్రపటాలు క్యాంప్ కార్యాలయంలో లేవని తమకు ప్రజల నుండి ఫిర్యాదు వచ్చిన సందర్భంగా తాము బుధవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయానికి వెళ్లి సీఎం,మంత్రి చిత్రపటాలు ఉంచడం జరిగిందని,వాటిని తొలగించినట్లయితే మరలా ఏర్పాటు చేస్తామని తెలిపారు.కలెక్టరేట్ లో జరిగే ప్రభుత్వ కార్యక్రమాలలో ఏర్పాటు చేసే ఫ్లెక్సీలలో సీఎం,మంత్రి ఫోటోలతో పాటు ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి ఫోటో కూడా ఉంచడం జరుగుతుందని,ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ అయినప్పటికీ తమ ప్రభుత్వం ప్రోటోకాల్ పాటిస్తుందన్నారు.కొందరు బీఆర్ఎస్ నాయకులు క్యాంపు కార్యాలయాన్ని ప్రైవేట్ ఆస్తిగా పేర్కొనడాన్ని తప్పు పట్టారు.ఎమ్మెల్యేగా ఎవరు గెలిస్తే వారికి ఆ భవనం కేటాయించడం జరుగుతుందన్నారు.ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలోకి వెళ్లిన తమ నాయకులు ఫోటోలు పెట్టి బయటికి వెళ్ళారని చెప్పారు.కావాలనే కొందరు బీఆర్ఎస్ నాయకులు తమపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు.ఏ నాయకుడు ఎలాంటివారో ప్రజలకు తెలుసన్నారు.ఈ సమావేశంలో నాయకులు రుద్రంగి రవి,నాగుల వాసు,ఆలేటి మాణిక్యం,గడ్డం వెంకన్న,సిరివెళ్ల శభరి,గండూరి రమేష్, కోల నాగరాజు,బొజ్జ సంజయ్,సిద్దిక్,సృజన్ తదితరులు పాల్గొన్నారు.

# సంగెం భీమలింగం కత్వా వద్ద వ్యక్తి మృతదేహం లభ్యం.

**వలిగొండ సెప్టెంబర్ 18(ప్రజాజ్యోతి ప్రతినిధి)**

మూసీ నది ఎగువన కురుస్తున్న అతి భారీ వర్షాలకు మూసీ నదికి పోటెత్తిన వరదలో వ్యక్తి మృతదేహాన్ని మండల లోని సంగెం గ్రామ పరిధిలోని భీమలింగం కత్వా వద్ద మూసీ లోలెవల్ వంతెనపై గురువారం స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని ఘటన స్థలంలో విచారణ చేసి సంగెం వద్ద మూసీ నదిలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం కొట్టుకొచ్చినట్లు మూసీ పరివాహక ప్రాంత పోలీస్ స్టేషన్లకు సమాచారం చేరవేశారు. సమాచారం తెలుసుకున్న హైదారాబాద్ హబీబీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇటీవల కురిసిన వర్షానికి వచ్చిన భారీ వరదలలో గల్లంతైన వ్యక్తి కుటుంబ సభ్యులకు పోలీసులు సమాచారం ఇచ్చారు. సమాచారం తెలుసుకున్న వ్యక్తి గల్లంతైన కుటుంబ సభ్యులు మృతదేహం లభ్యమైన చోటు చేరుకొని మృతుడు కంబలే అర్జున్ (28)గా గుర్తించారు. మృతుని కటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నాట్లు ఎస్సై యుగంధర్ తెలిపారు.



# వ్యవసాయాధికారి సస్పెండ్.. ఉత్తర్వులు జారీ

**నిడమనూరు,సెప్టెంబర్ 18(ప్రజాజ్యోతి):**

నిడమనూరు మండల వ్యవసాయ అధికారి ముని కృష్ణయ్యను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సస్పెండ్ చేశారు. గత కొద్ది రోజులుగా యూరియా దొరక రైతులు ఇబ్బందులు పడుతుండడంతో పాటు రైతులు గురువారం నిడమనూరులో 2 గంటలకు పైగా కోదాడ - జడ్చర్ల జాతీయ రహదారిపై రాస్తారోకో,ధర్నా చేపట్టారు. ఇరువైపుల సుమారు 2 కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. రాస్తారోకో సమయంలో ఏ ఓ ముని కృష్ణయ్య హెడ్ క్వాటర్స్ లో అందుబాటులో లేకపోవడం విషయం తెలుసుకున్న జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సస్పెండ్ చేస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేశారు.

# వ్యక్తి అదృశ్యం

**నిడమానూరు, సెప్టెంబర్18(ప్రజాజ్యోతి)**



:కొండేటి బాలకృష్ణ(35)అదృశ్యమైన సంఘటన నిడమనూరు మండలంలోని సూరేపల్లి గ్రామంలో గురువారం చోటు చేసుకుంది.కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం కొండేటి బాలకృష్ణ(35) వ్యవసాయం చేసుకుంటు జీవనం సాగిస్తున్నాడు.గత కొద్ది రోజుల నుంచి అతనికి తన భార్య విజయ నిర్మలకు మధ్య చిన్నపాటి గొడవలు జరుగుతుండగా తల్లి ఇద్దమ్మ నచ్చజెప్పేది. మంగళవారం సాయంత్రం మళ్ళీ ఇద్దరి మధ్య చిన్నపాటి తగాదా కావడంతో కొండేటి బాలకృష్ణ తన ద్విచక్ర వాహనం మీద బయటకి వెళ్ళి తిరిగి ఇంటికిరాలేదు,ఫోన్ చేయగా స్విచ్ఆఫ్ లో వుందని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.వ్యక్తి తను అందాజ 5.7 ఫీట్ ఎత్తు, చామన ఛాయ రంగులో వుండి, నీలి రంగు చొక్కా, సిమెంటు కలర్ లుంగీ దరించినాడు. కొండేటి బాలకృష్ణ తల్లి ఇద్దమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ సురేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# రాగల మూడురోజులు భారీ వర్షాలు

### పలు జిల్లాలకు

### ఎల్లో అలర్ట్ జారీ

**హైదరాబాద్**

:తెలంగాణలో రాగల మూడురోజులు భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీచేసింది. సూర్యాపేట, సిద్దిపేట, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, నాగర్ కర్నూల్ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడుతాయని.. అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వానలు పడే అవకాశాలున్నాయని వివరించింది. శుక్ర, శనివారాల్లో రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలుపడుతాయని వాతావరణశాఖ హెచ్చరించింది. దక్షిణ ఇంటీరియర్ కర్నాటక నుంచి తమిళనాడు మీదుగా కొమోరిన్ ప్రాంతం వరకు సగటున సముద్ర మట్టానికి 0.9 కిలోమిాటర్ల ఎత్తులో ద్రోణి విస్తరించిందని ఉందని తెలిపింది.

# భవన నిర్మాణ కార్మిక సంక్షేమ మండలి నిధులను ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు మళ్లించడం తక్షణమే ఆపాలి యల్క సోమయ్య గౌడ్





**మఠంపల్లి సెప్టెంబర్ 18 ప్రజా జ్యోతి**

మఠంపల్లి మండల కేంద్రంలోని సిఐటియు కార్యాలయంలో గురువారం జరిగిన భవన నిర్మాణ కార్మిక సంఘం 3వ మహాసభకు ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా ప్రధాన కార్యదర్శి యల్క సోమయ్య గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ భవన మరియు ఇతర నిర్మాణ కార్మిక సంక్షేమ మండలి నిధులను సరైన ప్రణాళిక లేకుండా ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించడం తీవ్ర అన్యాయం అని తెలిపారు.ప్రైవేటు కంపెనీలకు ఇచ్చిన ?346.36 కోట్లు వెంటనే తిరిగి వెల్ఫేర్ బోర్డులో జమ చేయాలని జీవో నెంబర్ 12 ను సవరించి సంక్షేమ పథకాలు నేరుగా బోర్డు ద్వారానే కార్మికులకు అందించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో రాబోయే రోజుల్లో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ క్రమంలో సెప్టెంబర్ 23న సూర్యపేట జిల్లా కేంద్రంలోని సూర్యపేట, కోదాడ కార్మిక సంక్షేమ కార్యాలయాల ముందు ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు.ఈ మహాసభలో 15 మంది సభ్యులతో కొత్త కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షుడిగా షేక్ నాగుల మేర,ప్రధాన కార్యదర్శిగా కందుల నాగలక్ష్మి,కోశాధికారిగా మామిడి నాగరాజు బాధ్యతలు స్వీకరించారు.కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు సయ్యద్ రన్ మియా,భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు లకావత్ బాలాజీ నాయక్, జిల్లా కమిటీ సభ్యులు కొమర రాజు,ధనావత్ నెహ్రూ,లకపతి,సక్రు,శంకర్, జమ్మ నాగు,రంగా,సోమయ్య, పద్మ,లలిత,నేల శాంతి,సరిత, స్వామి బిందు,మేఘ తదితరులు పాల్గొన్నారు.

# సాఫ్ట్‌వేర్‌తో ఓట్ల తొలగింపు అసాధ్యం

### రాహుల్ విమర్శలను ఖండించిన ఇసి

### అబద్దాల ప్రచారంతో అస్థిరత సృష్టించే యత్నం

### రాహుల్ విమర్శలపై మండిపడ్డ బిజెపి నేతలు

**న్యూఢిల్లీ,**

ప్రత్యేక సాఫ్ట్‌వేర్ వాడి ఓట్లను తొలగిస్తున్నారంటూ కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ చేసిన విమర్శలను కేంద్ర ఎన్నికల సంఘం ఖండించింది. అదంతా నిరాధార, అసత్య ప్రచారమని వెల్లడించింది. ఆన్‌లైన్ వేదికగా ఓట్లను తొలగించడం సాధ్యం కాదని స్పష్టం చేసింది. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసింది. సంబంధిత వ్యక్తికి సమాచారం ఇవ్వకుండా ఏ ఒక్కరి ఓటు తొలగించడం లేదు.. ఆన్‌లైన్‌లో మరెవరూ తొలగించలేరని కూడా వివరించింది. 2023లో అలంద్ అసెంబ్లీ నియోజవర్గంలో ఓటర్ల తొలగింపునకు విఫల ప్రయత్నాలు జరిగాయి. ఆ వ్యవహారంపై దర్యాప్తు కోసం ఎన్నికల సంఘమే ఫిర్యాదు చేసింది. రికార్డుల ప్రకారం.. అలంద్ అసెంబ్లీకి 2018లో జరిగిన ఎన్నికల్లో భాజపా అభ్యర్థి విజయం సాధించారు. 2023లో కాంగ్రెస్ నేత బీఆర్ పాటిల్ గెలుపొందారని ఈసీ వెల్లడించింది. ఇలా తొలగంపు అన్నది జరగదని కూడా ఇసి స్పష్టం చేసింది. ఇదిలావుంటే ఓట్ల తొలగింపు అంటూ రాహుల్ తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేస్తున్నారని భాజపా దుయ్యబట్టింది. రాహుల్‌కు రాజ్యాంగం, చట్టం అర్థం కావడం లేదు. 2014 నుంచి మోదీజీ సాధిస్తున్న విజయాలన్నీ నిజం కాదని ఆయన ఆరోపిస్తున్నారు. ఈ వ్యాఖ్యలు దేశ ప్రజలకు, ఓటర్లకు అవమానం. ఆయన బాంబు గురించి మాట్లాడుతున్నారు. ఈ ప్రకటనలను తీవ్రంగా ఖండిస్తున్నాను అని మాజీ కేంద్రమంత్రి రవిశంకర్ ఆగ్రహం వ్యక్తంచేశారు. హైడ్రోజన్ బాంబు పేలుస్తామని కాంగ్రెస్ వాళ్లు అంటున్నారు. ఆ బాంబ్ ఇలాగే ఉంటుందా..? వాళ్లు ఓటమిని చవిచూస్తున్నారు. ఈ సమయంలో వారు చేయాల్సింది దానిని అంగీకరించడం. కష్టపడి మీా స్థాయికి వస్తామనేలా వారి మాటలు ఉండాలి. అంతేకానీ దానికి బదులుగా వారు కోర్టుల జోక్యాన్ని కోరుకుంటున్నారు. లేకపోతే వేరొకరిపై నిందలు వేస్తున్నారని దిల్లీ మంత్రి మజీందర్ సింగ్ సిర్సా మండిపడ్డారు. బంగ్లాదేశ్, నేపాల్ తరహా అశాంతి భారత్‌లో సృష్టించాని రాహుల్ భావిస్తున్నారని కమలం పార్టీ నేత అనురాగ్ ఠాకూర్ విమర్శించారు. రాహుల్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ దాదాపు 90 ఎన్నికల్లో ఓటమి చవిచూసిందని, దాంతో ఆయన అసహనం రోజురోజుకూ పెరుగుతోందని ఎద్దేవా చేశారు. క్షమాపణలు కోరడం, కోర్టు మందలింపులు ఆయనకు పరిపాటిగా మారిపోయాయని అన్నారు.

# కొడుకు పెళ్లి రిసెప్షన్ రద్దు చేసుకున్న ఎమ్మెల్యే

**హైదరాబాద్,**

మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఉదారత చాటుకున్నారు. రైతుల సంక్షేమం కోసం రెండుకోట్లు విరాళంగా ఇచ్చారు. దీనిని చెక్కు రూపంలో సిఎం రేవంత్ రెడ్డికి అందించారు. తన నియోజకవర్గంలోని రైతుల కోసం ఖర్చు చేయాలంటూ రాష్ట్ర ప్రభుత్వానికి మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి , ఆయన కుటుంబసభ్యులు విరాళం అందించారు. ఈ మేరకు సీఎం రేవంత్‌ను లక్ష్మారెడ్డి కలిసి రూ.2కోట్ల చెక్ అందజేశారు. లక్ష మంది రైతులకు ఒక్కో యూరియా బస్తా ఉచితంగా అందించాలని సీఎంను ఆయన కోరారు. ఇటీవల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి కుమారుడు సాయి ప్రసన్న వివాహం జరిగింది. మిర్యాలగూడలో భారీ ఎత్తున రిసెప్షన్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే భావించారు. కానీ రిసెప్షన్‌ను రద్దు చేసుకుని ఆ డబ్బును రైతుల కోసం ఖర్చు చేసేందుకు ఆయన ముందుకు వచ్చారు. దీంతో వెంటనే సిఎంకు చెక్కును అందించారు. లక్ష్మారెడ్డి, ఆయన కుటుంబ సభ్యులను సీఎం అభినందించారు.